## ఈవారంలో

# మన దేశం

★ ప్రపంచంలో నెహ్రూవలె ఇతర నాయకులెవ్వరూ ప్రజలచే ప్రేమింపబడుటలేదనడం అతిశయోక్తి కాదు.

★ రాష్ట్రాల పునర్నిర్మాణ సమస్యలు స్వల్పకాలంలో సామరస్య పూర్వకంగా పరిష్కారంగావడం కాంగ్రెసు నాయకుల ప్రతిభావిశేషమే.

★ రాష్ట్రాల పునర్నిర్మాణంవల్ల కొత్త రాజకీయ ఆర్థిక సమస్యలుత్పన్నం కాగలవనిపిస్తున్నది. కొత్తవారికి పదవులుదక్కడం, పాతవారిలో కొందరు ఉద్వాసనగావడం సంభవం.

★ ఇండియా సందర్శించిన నేపాలురాజు రాజామహేంద్ర దంపతులకు సుస్వాగతం. ఇండియాపట్ల వారిస్నేహసౌహార్దాలకు కృతజ్ఞతాపూర్వక అభివందనాలు.

సమాజంలో నాయకులుగా కొందరు ఉద్భవించడం సర్వసామాన్యం. కాని వారిలోకూడ వాస్తవమైన గొప్పనాయకుడు, గొప్పతాత్వికుడు, గొప్పదేశభక్తుడునగు వ్యక్తి ఎప్పుడో ఒకప్పుడుగాని జన్మించరు. అలాంటి ఉత్తమనాయకుడే జవహర్‌లాల్ నెహ్రూ. వారికి 65 ఏండ్లు నిండి వారు తన 66 వ జన్మదినోత్సవం జరుపుకోవడం భారత ప్రజల మహద్భాగ్యం. నాయకులు రెండురకాలు. కేవలం ప్రజల విధేయతను కోరేవారొకరు; ప్రజలలో సృజనాత్మకశక్తిని ప్రబోధించేవారు మరొకరు. మొదటిరకానికిచెందిన నాయకుడు — నియంత; అతను వాస్తవంగా నాయకుడు కానేరడు. అతను కొరడాతో



అరవై ఆరేళ్లునిండిన భారత ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూజీకి 'జమీన్‌రైతు' జేజేలు.

ప్రజలనుతోలి నడిపిస్తాడు. అంతే. అలాంటి వ్యక్తిగాదు నెహ్రూ. ప్రజల సృజనాత్మకశక్తిపట్ల నెహ్రూకు ప్రబల విశ్వాసంకలదు. ప్రభుత్వ విధానాలు, ఆర్థికవ్యవస్థలు — ఏదిగాని వ్యక్తి స్వేచ్ఛతో స్వీకరింపబడేదిగా వుండాలనేదే నెహ్రూ అభిమతం. గొప్ప నాయకులకుండాల్సిన సుగుణాలు — నీతి నిజాయితీలు నెహ్రూలో మూర్తీభవించియున్నాయి. ప్రజలపట్ల ఆయనకుగల ప్రేమానురాగాలు మిక్కిలి గాఢమైనవి. కొలతకందేవికావు. వారి మనస్సు, ఆత్మ పరిశుద్ధమైనవి. ఆయనకార్యశూరుడు. సాహసి. ప్రపంచంలో నెహ్రూ ప్రేమించబడేవిధంగా, బహుశా ఇతరదేశాలనాయకులెవరూ తన ప్రజల ...ంతగా ప్రేమించబడడంలేదనడం అతిశయోక్తి కానేరదు. జవహరుని నాయకత్వాన భారతదేశం ఇనుమడించిన కీర్తిప్రతిష్టల నందగలదని ఆశిస్తూ, వారి 66 వ జయంతి సందర్భములో వారికి మా శుభకాంక్షలందజేస్తున్నాం. ఇంకా ఆయన తన దేశాన్ని సేవించుటకు నూరేండ్ల పరిపూర్ణ ఆయురారోగ్యములనొసగి ఆయనను పరమేశ్వరుడు బ్రోచుగాక!

• • •

రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘసిఫార్సులపై కాంగ్రెసు కార్యవర్గం చేసిననిర్ణయాలపట్ల అనుకూలత సర్వత్రా కానరావడం హర్షణీయమైన విషయం. మిక్కిలి వివాదగ్రస్తంగా వున్న బొంబయి విషయంలో మహారాష్ట్ర వర్గాలు, బొంబయినగరంతమకుదక్కలేదనేబాధవున్నా, హైకమాండు నిర్ణయంపట్ల సంతృప్తి వెల్లడించడం ముదావహం. గుజరాత్ కాంగ్రెసూ, వ్యాపారస్థులుకూడ కాంగ్రెసు నిర్ణయాన్ని హర్షిస్తున్నారు. ఐదేండ్లపిమ్మట బొంబయి నగరభవిష్యత్తు నిర్ణయించుకోవచ్చు కావున ఇప్పట్లో కాంగ్రెసు కార్యవర్గ నిర్ణయమే సముచితమైనది. మధ్యప్రదేశ్ నిర్మాణం ఒక్క భావవిషయంలోతప్ప, పరిపాలనా సౌలభ్యం, రహదారుల సౌకర్యం, ఆర్థికస్తోమతలదృష్ట్యా అమోదయోగ్యంగాకపోయినా, ప్రస్తుత పరిస్థితిలో అంతకంటే ప్రత్యామ్నాయమార్గంలేదు. నెహ్రూ-పంత్-ఆజాద్ — ఢేబర్ ఉపసంఘం కర్ణాటక విషయంలోగల వివాదమును పరిష్కరించగలరనే విశ్వాసంకలదు. పంజాబురాష్ట్ర సమస్యల పరిష్కారంలో తాము నెహ్రూకు తోడ్పడగలమని అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ ఆయనఎదుటచేసిన సౌహార్ద్ర ప్రకటనదృష్ట్యా పంజాబు సమస్యకూడా సులభంగా పరిష్కారం కాగలదనిపిస్తున్నది. తెలంగాణా నాయకులకు నచ్చచెప్పి, విశాలాంధ్ర నిర్మాణానికి హైకమాండు తోడ్పడడం ప్రత్యేకంగా గమనార్హం. ఫజల్ ఆలీకమిషన్ తమ నివేదికను ప్రకటించి నెలరోజులు గడవాయో లేదో అంత స్వల్ప వ్యవధిలోనే కాంగ్రెసు అధిష్ఠానవర్గం గడ్డు సమస్యలను పరిష్కరించగలగడం గొప్ప విశేషం. కాంగ్రెసు నాయకుల ప్రతిభావిశేషాలకు యిదొక ప్రబల నిదర్శనం కూడా.

• • •

నాయకుల ప్రతిభావిశేషంతో నవభారత స్వరూపం తీర్చిదిద్దబడడం హర్షణీయమేగాని క్రొత్తరాష్ట్రాల నిర్మాణంద్వారా రాజకీయ ఆర్థిక సమస్యలు ఉత్పన్నమయ్యేట్లున్నవి. క్రొత్తబొంబయిరాష్ట్రప్రభుత్వానికి యస్. కె. పాటిల్ ముఖ్యమంత్రి కావచ్చునని, మొరార్జీ దేశాయి కేంద్రమంత్రికావచ్చునని పరిశీలకుల భావన. ఇప్పుడే అస్థిర పరిస్థితిగా వున్న మైసూర్ ముఖ్యమంత్రి హనుమంతయ్యకు ఉద్వాసన జరిగినా ఆశ్చర్యపడనక్కరలేదు. మహారాష్ట్రకు బి. యస్. హీరే ముఖ్యమంత్రి కావచ్చు. మధ్యప్రదేశ్ రవిశంకర్ శుక్లాయే ముఖ్యమంత్రి కాగలడని కొందరు భావించినా, నాల్గయిదు రాష్ట్రాలసమ్మేళనంద్వారాఏర్పడ్డ కొత్త మధ్యప్రదేశ్ రాజకీయాల స్వరూపంగూడా యిప్పుడే యిదమిద్ధమని చెప్పడానికి వీల్లేకుండా వుంది. కర్ణాటక రాజకీయ భవితవ్య స్వరూపం అయోమయం. ఆంధ్ర రాజకీయాల బహుశా మార్పులుండబోవు.

రాజకీయ సమస్యలు ఎటూగో సర్దుబాటు కావచ్చు. కాని ఆర్థిక సమస్యలట్లాగాదు. కొత్తరాష్ట్రాల నిర్మాణంద్వారా వుత్పన్నమయ్యే ఆర్థిక సమస్యల ప్రభావం ప్రజాజీవితంపై పడకతప్పదు. ఇప్పటిదాకా స్వయం పోషకంగావున్న రాష్ట్రాలు లోటు రాష్ట్రాలయ్యేట్లున్నాయి. కేంద్రప్రభుత్వ ఋణాల ద్వారా కాలం వెళ్ళబుచ్చక తప్పదనిపిస్తున్నది. వచ్చే మార్చి నెలలోగాని ఆయా రాష్ట్రాలఆర్థికస్వరూపం పూర్తిగా తెలియగలదు.

• • •


—కొరవ 6 పేజీలో



గత 21 తేది సింగరాయకొండలో అగ్గాతా రామయ్యశెట్టిచేత నిర్మింపబడిన హైస్కూలు భవనాలకు ముఖ్యమంత్రి ప్రవేశోత్సవం జరిపినప్పటిచిత్రం. చిత్రంలో ఎడమనుండి కుడికి, పద్మనాభుని నరసింహంశెట్టి [స్కూలుకమిటీ కోశాధికారి], శిఖాకొల్లు సుబ్బారావు [పంచాయితీ అధ్యక్షులు], మండలపు రామానాయుడు [కమిటీ ప్రెసిడెంటు], పైడా సుబ్బరామయ్య, శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, అగ్గా రామయ్యశెట్టి, నలమోతు చెంచురామానాయుడు, కొమ్మన సుబ్రహ్మణ్యం, డాక్టర్ వి. వి. శేషయ్య [కార్యదర్శి].



గత నెల 31 తేది నెల్లూరుతాలూకా జనకపాళెంలో వైద్యశాలభవన ప్రవేశోత్సవ సభలో వుపన్యసిస్తున్నారు. ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు. జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ హనుమంతరావు, శాసనసభ్యుడు శ్రీ వంగల్లు కోదండరామరెడ్డి, కలెక్టరు శ్రీ మహబుల్లా, పంచాయతి అధ్యక్షులు శ్రీ రామిరెడ్డి దశరథరామిరెడ్డిగారలుగూడా చిత్రంలో కలరు.



# జవహర్‌రెడ్డి సీటితగాదాలో గూడూరు-చెన్నూరు రైతుల ఘర్షణ!

నెల్లూరు సబ్‌జడ్జి కోర్టులో
O. S. 27 of 47. E. P. 174 of 55.

నెల్లూరు డి మును కోర్టులో
O. S. 195 of 41. E. P. 74 of 55.

18—11—55 :: శుక్రవారం
శ్రీ మన్మథ కార్తీక శుద్ధ చవితి

## స్వాగతం

**నేడు భారతభూమిపై కాలిడిన సోవియట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్, సోవియట్ కమ్యూనిస్టుపార్టీనాయకుడు కృశ్చేవ్‌లకు మా స్వాగతం. వారివెంటవచ్చిన తదితర మంత్రులు అధికారులులకుకూడా స్వాగతం.**

బుల్గానిన్, కృశ్చేవ్‌ల ఇండియా సందర్శనం విశేషమైన చారిత్రక ప్రాముఖ్యం గలది. ప్రాచ్యఖండంలో ఏ కమ్యూనిస్టేతర రాజ్యాన్నిగాని, పశ్చిమఖండంలో ఏ అగ్రరాజ్యాన్నిగాని యీ నాటివరకు సందర్శించని కమ్యూనిస్టునాయకులు యిండియాదావడం గొప్పవిశేషం. వారిరాక యొక్క రాజకీయప్రాముఖ్యతను గురించి విపులంగా అంచనా వేయజాలం.

మా దేశానికి — సోవియట్‌కూటమి — పశ్చిమరాజ్యాలకూటమి మధ్య ప్రచ్ఛన్న ...

## గూడూరు — చెన్నూరు

ఈ రెండుగ్రామాలకు ఆనాదిగా నీటి తగాదవున్నది.

ఆరవతరమున్నప్పుడు జిల్లా ఎగ్జిక్యూటివ్ యింజనీయరు రిపోర్టుమీద కలెక్టరు యేటికి అడ్డుకట్టించి చెన్నూరుకు నీరుపారించవచ్చునని ప్రభుత్వం జి. కే. వున్నదట. కాని సతకప్పుడు అసిస్టెంటు యింజనీయరు రిపోర్టుమీద కలెక్టరు అడ్డుకట్టించి నీరు పారించాలని, దానిమీద గూడూరు రైతులు మునసబ్‌కోర్టులో యింజక్షన్ దావా వేయగా యింజక్షన్ వుత్తర్వు యివ్వబడిందని, అయితే అవసర పరిస్థితుల్లో యీ కోర్టులో నీటిపంపకం ప్రస్తావనవస్తే తిరిగా ఆలోచించబడునని వుత్తర్వు చేశారని తెలుస్తున్నది.

పరిస్థితి చెన్నూరుచెర్లో నీళ్లులేవని, పైర్లు యెండిపోతున్నవని, గూడూరుచెర్లో నీళ్లు వుండి ఆ పైర్లు పండగలవుకాబట్టి యేటికి అడ్డుకట్టకట్టి తమపైర్లకు నీరుపారించమని చెన్నూరురైతులు కోరినట్లు, ఎగ్జిక్యూటివ్ యింజనీయర్ కలెక్టరుకు రిపోర్టు ...

## నెల్లూరు వరుస చెళ్లు

(విమర్శకుడు)

### కొడవలూరు అధ్యక్షుడు

### పాదరాజుగూడవారులో యుద్ధమేఘాలు

### 'నాటకం'



స్థానికగుమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారికి గత 30 తేది గూడూరు పురపాలకసంఘం సన్మానించినప్పటి దృశ్యం. చిత్రంలో చైర్మన్ శ్రీ పసుపులేటి పెద్దయ్యనాయుడుగారుకూడా కలరు.

## ఆంధ్రభావతరంగాలు

(మొదటి పెటకారవ)

# జిల్లా నలుమూలలనుండి క్షామనినాదం!

## క్షామం

జిల్లా నలుదిక్కులనుండి క్షామనినాదాలు వినవస్తున్నవి. వర్షం లేదు. పైర్లు యెండిపోతున్నవి. విశాఖ కార్తె 19 తేదిని ప్రవేశించి, అనూరాధ ప్రవేశిస్తున్నది.

## విద్యుచ్ఛక్తివల్ల మరణం

గత 14 తేది రాత్రి ... ఎలక్ట్రిక్ షాక్ వల్ల ... చనిపోయాడని తెలుస్తున్నది.

## నెహ్రూ జయంతి

14 తేది ... నెహ్రూజయంతి జరిగింది. కాంగ్రెసు అధ్యక్షుడు హనుమంతరావు, ... మున్నగువారు పాల్గొన్నారు.

## 'మిత్రుని అస్తమయము'

-- మహోపాధ్యాయ శ్రీ దుర్భా సుబ్రహ్మణ్య శర్మ --

## నేలటూరు హత్య

## శ్రీ కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయం

నెల్లూరు.

### ఐదు ఎకరాల భూదానం

ఒక దాతయగు నాయకుడు మా విద్యాలయ పోషణకుగా ఐదెకరాలు మాగాణి భూమి దానం చేసినందుకు వారికి మా ధన్యవాదాలు.

ఇట్లే సంపన్న గృహస్థులు తలా ఒక ఎకరాభూమి దానం చేసి విద్యాలయ శాశ్వతపోషణకు ఉపకరిస్తూ, స్త్రీ విద్యావాసన పుణ్యాన్ని కట్టుకోవాలని ప్రార్థిస్తున్నాం.

పొణకా కనకమ్మ
అధ్యక్షురాలు

## వ్రాయాలనే వ్రాస్తున్నా

నెల్లూరు డి మును కోర్టులో
O. P. No. 3 of 1955.

